# తెలుగు పేపర్-1

(ప్రథమ భాష)

సమయం : గం|| 2.45 ని|| మార్కులు: 50

---

సూచనలు : 1. ప్రశ్నా పత్రంలో మూడు సెక్షన్‌లు ఉంటాయి.

2. ప్రశ్నాపత్రము చదువుకోవడానికి 15 ని||లు జవాబులు రాయడానికి గం||2.30 ని||లు సమయం ఉంటుంది.

3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే వ్రాయాలి.

4. సమాధానాలు స్పష్టంగా గుండ్రంగా వ్రాయాలి.

---

## సెక్షన్-1

**I. అవగాహన - ప్రతిస్పందన** **16 మా**

**అ) ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి.** **1×4=4 మా**

1. వడిగొనితేకులుప్పతిల వాలినకేసరముల్ దలిర్పఁబు
ప్పొడి దలమెక్కితేనియలు పొంగి తరంగలుగాఁజెలంగిపైఁ
బడు నెలదేఁటిదాఁటులకుఁ బండువులై నవసౌరంభంబులు
గ్గడువుగ నుల్ల సిల్లెఘనకైరవషండమునిండువెన్నెలన్

(లేదా)

నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించునా
నీరమె ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చునా
నీరమె శుక్తిలోఁబడి మణిత్వముగాంచు సమంచిత ప్రభన్
బౌరుష వృత్తులిట్లధమ మధ్యము నుత్తముగొల్చువారికిన్

**ఆ) ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, భావాన్ని వ్రాయండి.**

**1×4=4మా**

2. తన చూపంబుధిమీఁద ................................

.........................................................

.........................................................

............................. గుప్పించి లంఘించుచోన్

(లేదా)

వేదపురాణ శాస్త్ర పదవీ ...............................

.........................................................

.........................................................

....................................... ఘల్లు ఘల్లనన్



www.sakshieducation.com

**ఇ. క్రింది పరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 4×1=4 మా**

నాపెంపుడు ఏనుగు పేరు 'కరి', నాకు ఒక పెంపుడు పావురం కూడా ఉంది. దాని పేరు 'చిత్రగ్రీవం'. చిత్ర అంటే ఉల్లాస భరితమైన రంగులతో నిండిన అని అర్థం. 'గ్రీవం' అంటే కంఠం. నా పావురం మెడ చిత్ర విచిత్ర వర్ణభరితం అన్నమాట అప్పుడప్పుడు అందుకే మా పావురాన్ని 'హరివిల్లు మెడగాడు' అని ముద్దుగా పిలుస్తూ ఉంటాను.

3. రచయిత పెంపుడు ఏనుగు పేరేమి?
4. చిత్రగ్రీవం అనగా అర్థమేమి?
5. రచయిత పావురాన్ని ముద్దుగా ఏమని పిలుస్తాడు?
6. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

**ఈ. క్రింది పరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానపరుచుము. 4×1=4 మా**

పొట్టలోని పుట్టకురుపుతో సంఘం
కట్టెదుట కళవళపడిపోతుంటే
నిట్ట నిలువున రోదసిలోనికి
కట్టలు కట్టుకొని దూసుకొనిపోయి
కట్టుకొని పోయేదేమిటని

7. సంఘంలో ఏ విషయాన్ని పొట్టలోని కురుపుతో పోల్చాడు.
8. 'కట్టెదుట' పదములోని సంధిని గుర్తించండి?
9. 'రోదసి' పదానికి అర్థాన్ని వ్రాయండి?
10. పై 'వచన కవిత' వ్రాసిన కవి ఎవరు?

## <u>సెక్షన్-2</u>

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత 22 మా**

**అన్ని ప్రశ్నలకు సమాధానం వ్రాయండి. 7×2=14మా**

11. నైతిక విలువలు తెలియజెప్పె మీ పాఠం ఆధారంగా ధర్మవర్తనులను నిందించుట వలన ప్రయోజనం లేదు. అనే విషయాన్ని సోదాహరణంగా వివరించుము?
12. శాల్యూట్లన్నీ హీరోలకే, హీరోయిన్లు ఆ తర్వాతే అనిన షాహుకారు జానకి మాటలను మీ పాఠ్యాంశం ఆధారంగా సమర్పించండి?
13. 'పల్లెటూళ్ళు కన్నీళ్ళు పెడుతున్నాయి' అనిన రచయిత మాటల్ని వివరించండి?

14. నిజంగా ధన్యుడెవరో తెలియజెప్పిన 'ధన్యుడు' పాఠ్యాంశ రచయితను గూర్చి వ్రాయండి?

15. మహిళా వరణం గ్రంథాన్ని పరిచయం చేసే 'పీఠిక' ప్రక్రియను తెల్పండి?

16. మానవ సంబంధాలు తెలియజెప్పి గోరంతదీపాలు పాఠ్యాంశ నేపథ్యాన్ని తెల్పండి?

17. వ్యాసుని పాత్ర స్వభావాన్ని మీ సొంతమాటల్లో వ్రాయండి?

**క్రింది ప్రశ్నలకు పది లేదా పన్నెండు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.** **2×4=8 మా**

18. "వనితారత్నంబులీభవ్యహైందవ భూజంగమ పుణ్య దేవతలు' అనిన శివాజీ సౌశీల్యాన్ని మీ పాఠ్యాంశం ఆధారంగా తెలియజేయండి?

(లేదా)

"కోపం ఎంతటి గొప్పవారినైనా విచక్షణారహితంగా ప్రవర్తింపచేస్తుంది" అని భిక్ష అను పాఠ్యాంశం ద్వారా తెలియజేయండి.

19. వృద్ధునికి ప్రయోజకుడైన యువకునికి మధ్య ఉన్న అనుబంధాన్ని "గోరంత దీపాలు" కథానిక ద్వారా విశ్లేషిస్తూ మీ సొంత మాటల్లో వ్రాయండి?

(లేదా)

ధనం యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ ధన్యుడు పాఠ్యాంశం ఆధారంగా మీ అభిప్రాయాన్ని తెలియజెప్పండి?

## సెక్షన్-3

**III. భాషాంశాలు : (పదజాలం, వ్యాకరణాంశాలు)** **12 మా**

20. "సంయమివరా! యిటురమ్మని పిల్చెహస్తవం
ఙ్ఞాదరలీల రత్నఖచితాభరణంబులు ఘలుఘల్లనన్"
ఈ పాదములందలి అలంకారాన్ని గుర్తించి లక్ష్యలక్షణ సమన్వయం చేయండి.

21. చిక్కనిపాలపై మిసిమి, జెందిన మీంగడ పంచదారతో"

(లేదా)

"గాడ్పువేల్పుపట్టి గట్టెక్కియుక్కున
జూ చేసూచి నేటి జోటిమగని"
పై పద్య పాదములలో ఒకదానిని గణవిభజన చేసి లక్ష్యలక్షణ సమన్వయం చేయండి.

**క్రింది సూచించిన విధము జవాబులు వ్రాయండి.** **12×1/2=6 మా**

22. కొత్త పరిమళాలతో పరిసరాలను <u>కైరవములు</u> సంతోషభరితం చేశాయి. (గీతగీసిన పదానికి అర్థం గుర్తించండి)

అ) తామరలు ఆ) మల్లెలు ఇ) కలువలు

23. సంజవెలుగులో చెరువునందలి నీరు కొత్త అందాన్ని సంతరించుకొన్నది. (గీతగీసిన పదానికి అర్థం వ్రాయాలి)

24. 'కోటివిద్యలు కూటికొరకే' కనుక సమయానికి భోజనం చేయాలి. (పై వాక్యంలో పర్యాయపదాలు గుర్తించండి)

25. భగీరథుని వెంట వెళ్ళి భాగీరథి యై, జాహ్నుని కర్ణరంధ్రములు నుండి వెలువడి జాహ్నవి అయినది. (గీతగీసిన పదాలు పర్యాయ పదాలుగా గల పదం గుర్తించండి)

26. కాలం చాలా విలువైనది, వృథా కాలక్షేపం చేయకూడదు (గీతగీసిన పదానికి నానార్థాలు వ్రాయండి)

27. పరివ్రాజకుడు అనగా సన్యాసి (గీతగీసిన పదానికి వుత్పత్త్యార్థం వ్రాయండి)

28. అజంతా గుహలయందలి కుడ్యములపై చిత్రములు నయనానందకరం (గీతగీసిన పదానికి వికృతి రూపం వ్రాయండి)

29. సింహాలు గోబల్లో నిద్రిస్తున్నాయి. (గీతగీసిన పదానికి ప్రకృతి రూపం వ్రాయండి)

30. చిన్నయసూరి సంస్కృతాల్లో భాషల్లో మంచి పండితుడు. (గీతగీసిన పదాన్ని విడదీసి వ్రాయండి)

31. 'సంస్కరణోద్యమ' రథచక్రాల క్రింద ఎందరో స్త్రీలు నలిగిపోయారు. (గీతగీసిన పదానికి సంధిని గుర్తించండి)

32. ఆర్థిక పరిమితుల దృష్ట్యా వందమంది స్త్రీలను మహిళావరణం పుస్తకంలో చేర్చదలచారు. (గీతగీసిన పదం ఏ సమాసమో గుర్తించండి)

33. రామలక్ష్మణుల యుద్ధములో రావణ కుంభకర్ణాది రాక్షసులను సంహరించారు. (పై వాక్యము నందు ద్వంద్వ సమాస పదాలు గుర్తించండి)